31-10-2023 ప్రాత:మురళి ఓంశాంతి "బాప్ దాదా" మధువనం

"మధురమైన పిల్లలూ - మీరు ఇప్పుడు పూజారుల నుండి పూజ్యులుగా, బికారుల నుండి యువరాజులుగా అవుతున్నారు, కావున మీరు సంతోషములో గంతులు వేయాలి, ఎప్పుడూ ఏడవకూడదు"

ప్రశ్న:- అవినాశీ జ్ఞాన రత్నాల వర్షము ద్వారా భారత్ ను షావుకారుగా తయారుచేయడానికి తండ్రి మిమ్మల్ని ఏ విషయంలో తమ సమానముగా తయారుచేస్తారు?

జవాబు:- బాబా అంటారు - పిల్లలూ, ఏ విధముగా నేను రూప్-బసంత్ గా (యోగ స్వరూపులు, జ్ఞాన స్వరూపులు) ఉన్నానో, అలాగే మిమ్మల్ని కూడా రూప్-బసంత్ గా తయారుచేస్తాను. ఏ అవినాశీ జ్ఞాన రత్నాలైతే మీకు లభించాయో, వాటిని ధారణ చేసి నోటి ద్వారా దానము చేయండి. ఈ మహాదానము ద్వారానే భారత్ షావుకారుగా తయారవుతుంది. ఏ విధంగా పిల్లలైన మీరు తండ్రి నుండి వారసత్వాన్ని తీసుకుంటున్నారో, అలాగే ఇతరులకు కూడా ఇవ్వండి. మీ కర్తవ్యము - అందరికీ దారిని తెలియజేయడము, సుఖాన్ని ఇచ్చేవారిగా అవ్వడము.

పాట:- న్యాయ మార్గంలో... (ఇన్సాఫ్ కీ డగర్ పర్...)

ఓంశాంతి. ఈ పాట కాంగ్రెస్ వారికి కూడా వర్తిస్తుంది మరియు పిల్లలైన మీకు కూడా వర్తిస్తుంది ఎందుకంటే వారు కూడా ఎంతో సహనం చేసి ఆంగ్లేయుల నుండి భారత్ ను విడిపించారు. కావున ఈ పాట వారు సంతోషములో పాడుకున్న పాట. వారు సంతోషాలనైతే జరుపుకుంటూ ఉంటారు కానీ ఎంత చేసినా సరే పాత ప్రపంచమైతే మారలేదు కదా. ప్రపంచమైతే అలా పాతగానే ఉంది. శ్రీమతము ద్వారా మనం ఈ ప్రపంచాన్ని మారుస్తున్నాము అని పిల్లలైన మీకు తెలుసు. వారు చెప్పేదానిని శ్రీమతము అని అనరు. శ్రీమతము ఒక్క భగవంతునిదే. మీరు ఇప్పుడు తండ్రి యొక్క శ్రేష్ఠాతి-శ్రేష్ఠమైన శ్రీమతముపై ఉన్నారు. వారేమో శ్రీకృష్ణుని పేరు వేసేసారు. ఇది శ్రీ శివబాబా మతమని ఇప్పుడు పిల్లలైన మీకు తెలుసు. కృష్ణుడిని బాబా అని పిలవడం శోభించదు. ఇది శ్రీ శివబాబా మతము. శ్రీ కృష్ణ బాబా మతము అనైతే అనరు. మీరు ఈ భారత్ ను మళ్ళీ పవిత్రముగా తయారుచేస్తున్నారు. భారతఖండమే ముఖ్యమైనది ఎందుకంటే ఇది అనంతమైన తండ్రి జన్మస్థానము. మొత్తం ప్రపంచములోని మనుష్యమాత్రులందరికీ తండ్రి ఎవరైతే ఉన్నారో అనగా సర్వుల సద్గతిదాత ఎవరైతే ఉన్నారో, ఇది వారి జన్మస్థానము. దీనిని సర్వోత్తమమైన తీర్థ స్థానము అని అంటారు, ఇటువంటి ఉన్నతోన్నతమైన తీర్థ స్థానము ఇంకేదీ లేదు. కానీ గీతలో పేరు మార్చేసారు. ఈ భారత్ అనంతమైన తండ్రి యొక్క జన్మస్థానమని ఈ భారతవాసులకే స్వయం తెలియదు. శివరాత్రిని జరుపుకుంటారు కానీ - శివుడు ఎవరు? ఎప్పుడు వచ్చారు? వారి నామ-రూపాలు ఏమిటి? అన్నది తెలియదు. మీరు ఇప్పుడు తెలుసుకున్నారు. ఇప్పుడు శివలింగము చిత్రములో తెల్లని స్టార్ ను చూపిస్తారు, తద్వారా ఇది పరమాత్ముని రూపమని మనుష్యులు స్పష్టంగా అర్థం చేసుకోగలరు. కానీ పూజలు మొదలైనవి ఎలా చేయాలి - అందుకే పెద్ద రూపాన్ని తయారుచేసారు. వాస్తవానికి వారు ఒక స్టార్. బాబా రత్నాల వ్యాపారి కూడా. బాబాకు తెలుసు, ఒక రాయి ఉంటుంది, దానిని స్టార్ రూబీ అని, స్టార్ ఫైన్ మాణిక్ అని, స్టార్ నీలమ్ అని అంటారు, అది అత్యంత విలువైనది. అన్నింటికన్నా పెద్ద స్టార్ ఫలానా ఖజానా నుండి దొంగలించబడిందని వార్తాపత్రికల్లో కూడా వచ్చింది. ఈ శివలింగమైతే ఎర్రగా ఉంటుంది, ఇందులో మధ్యలో తెల్లని స్టార్, స్టార్ లైట్ ఉంటుంది. అర్థం చేయించడానికి చాలా సులువు అవుతుంది. స్టార్ తెల్లగా ఉంటుంది కదా. ఆత్మ కూడా తెల్లగానే సాక్షాత్కారమవుతుంది. రూపమైతే అదే, కేవలం స్టార్ పెట్టాలి. ఇంకేమీ రాయాల్సిన అవసరం ఉండదు. అర్థం చేయించడం చాలా సులువు అవుతుంది. కింద అయితే రాయబడి ఉంది - స్వర్గ రాజ్యము మీ జన్మ సిద్ధ అధికారము ఎందుకంటే వీరు హెవెన్లీ గాడ్ ఫాదర్. స్టార్ లైట్ ను మధ్యలో పెట్టాలి. ఇప్పుడు బాబా డైరెక్షన్లు ఇస్తున్నారు. వెంటనే పని చేయాలి. స్టార్ చాలా ఫస్ట్ క్లాస్ గా కనిపించేటువంటి రాళ్ళు కూడా కొన్ని ఉంటాయి. ఇక్కడ వాటికి ఎంతో విలువ ఉంది. కానీ సత్యయుగములో ఈ వస్తువులకు విలువ ఉండదు. అక్కడ ఈ రత్నాలు రాళ్ళుగా లెక్కించబడతాయి, మహళ్ళలో పెడుతూ ఉంటారు. ఈ ప్రపంచం ఇప్పుడు మారుతోంది. మనం స్వర్గానికి యజమానులుగా అయ్యేందుకు తండ్రి నుండి వారసత్వాన్ని తీసుకుంటున్నామని, చదువుకుంటున్నామని పిల్లలైన మీకు తెలుసు. ఎవరు ఎంతగా చదువుతారో అంత ఉన్నత పదవిని పొందుతారు. చదవాలి మరియు చదివించాలి కూడా, అనగా తమ సమానంగా తయారుచేయాలి, అప్పుడే ఉన్నత పదవిని పొందగలుగుతారు. మేము బ్రాహ్మణులము, మేము సత్యమైన యాత్రను నేర్పించాలి అని పిల్లలు భావిస్తారు. ప్రతి ఒక్కరికీ తండ్రి పరిచయాన్ని ఇవ్వాలి. మనుష్యమాత్రులెవ్వరికీ తండ్రి గురించి

తెలియదు. తండ్రి అయితే ఒక్కరే. మిగిలినవారందరికీ తమ-తమ పాత్రలు లభించి ఉన్నాయి. ఒక ఆత్మ పాత్ర మరొకరితో కలవదు. ఆత్మ అయితే అవినాశీ, ఆత్మ రూపములో ఏ విధమైన తేడా ఉండదు. శరీరాలలో తేడా ఉంటుంది మరియు ప్రతి ఆత్మ యొక్క పాత్రలో తేడా ఉంటుంది. స్టార్ లైట్ లా ఉన్న ప్రతి ఆత్మలోనూ అవినాశీ పాత్ర నిండి ఉంది. అది అవినాశీ పాత్ర. ఈ విషయాలు కూడా మీకే తెలుసు, నంబరువారు పురుషార్థానుసారముగా. ఆత్మ గురించి భృకుటి మధ్యలో అద్భుతమైన సితార మెరుస్తుంది అని పాడుతారు కూడా. అద్భుతమైనదే కదా. ఇది ఎంత చిన్నని స్టార్, అందులో 84 జన్మల పాత్ర నిండి ఉంది. ఈ విషయాలను ఎప్పుడైతే వింటారో అప్పుడు - తప్పకుండా వీరిని చదివించేవారు ఆ పరమాత్మయేనని ఎన్నో అభినందనలను తెలియజేస్తారు. మీరైతే అందరినీ చదివించాలి. క్రిస్టియన్లకు ఇంగ్లీష్ మాత్రమే తెలిసినా, మీరు హిందీలో చెప్పండి, దానిని అనువాదం చేసేవారు ఇంగ్లీష్ లో అనువాదం చేసి వినిపిస్తూ ఉంటారు. వారి వద్ద అనువాదం చేసేవారు ఉంటారు. తండ్రి పరిచయాన్ని అయితే ఇవ్వాలి. ఏ విధముగా తండ్రి దుఃఖహర్త, సుఖకర్తనో, అలాగే పిల్లలైన మీరు కూడా తయారవ్వాలి. ప్రతి ఒక్కరికీ దారిని తెలియజేయాలి. ఇతరులను కూడా సుఖాన్ని ఇచ్చేవారిగా తయారుచేయడము - ఇది పిల్లలైన మీ కర్తవ్యము. మీరు స్వయం తండ్రి నుండి ఇంత వారసత్వాన్ని తీసుకుంటున్నారు కావున దానిని ఇతరులకు కూడా ఇవ్వాలి. ఇదే మహాదానము. ఈ ఒక్కొక్క మహావాక్యము లక్షల రూపాయల విలువైనది. శాస్త్రాల వాక్యాలు ఒకవేళ లక్షల రూపాయల విలువైనవి అయినట్లయితే మరి భారత్ ఇంత నిరుపేదగా ఎందుకు అవుతుంది?

కావున పిల్లలైన మీరు అర్థం చేయించాలి, తండ్రి పరిచయాన్ని ఇవ్వాలి, వారు కూడా పరమ ఆత్మయే, వారు రూప్ (యోగ స్వరూపులు) కూడా, బసంత్ (జ్ఞాన స్వరూపులు) కూడా. కానీ అవినాశీ జ్ఞాన రత్నాల వర్షాన్ని ఎలా కురిపించాలి? తప్పకుండా శరీరము కావాలి. కావున తండ్రి వచ్చి పిల్లలైన మిమ్మల్ని అనగా మీ ఆత్మను రూప్-బసంత్ (యోగ స్వరూపులు, జ్ఞాన స్వరూపులు) గా తయారుచేస్తారు. అవినాశీ జ్ఞాన రత్నాలను ధారణ చేయాలి. అంతేకాక నోటి ద్వారా వీటిని దానం చేయాలి, ఈ రత్నాలను ఎవ్వరూ వెల కట్టలేరు. దీని గురించి కూడా ఒక కథ ఉంది. కావున వీటిని ధారణ చేయాలి. శివబాబా, భం భం భోళానాథ్, మా జోలెను నింపండి అని అంటారు కదా. ఈ అవినాశీ జ్ఞాన రత్నాలతో జోలెను నింపుకోవాలి. తర్వాత అక్కడ మీ మహళ్ళు వజ్ర-వైఢూర్యాలతో తయారవుతాయి. కావున ఈ విషయాలను ప్రతి ఒక్కరికీ అర్థం చేయించాలి. ఎక్కడైతే తండ్రి ఉంటారో, అదే నిర్వాణధామము లేక ముక్తిధామము. బుద్ధుడు మొదలైనవారి గురించి నిర్వాణము చెందారు అని అంటారు. కావున అది అందరికీ ఇల్లు అయినట్లు కదా. అది తండ్రికి కూడా ఇల్లు. తండ్రి ఇప్పుడు అందరినీ తిరిగి తీసుకువెళ్ళేందుకు వచ్చారు. అపారమైన ధనాన్ని ఇస్తున్నారు. కావున తండ్రి పరిచయాన్ని మీరు ఇవ్వకపోతే ఇంకెవరు ఇస్తారు? తండ్రి అంటారు - నేను క్రిస్టియన్ ను, ఫలానాను... ఇవన్నీ దేహ ధర్మాలు, వీటన్నింటినీ వదిలి ఇప్పుడు తండ్రినైన నన్ను స్మృతి చేయండి. నన్ను మీరు భక్తి మార్గంలో స్మృతి చేస్తూ వచ్చారు. అంతిమ స్మృతిని బట్టి మరుసటి జన్మ ఉంటుందని అంటూ ఉంటారు కూడా. అంత్యకాలములో ఎవరైతే స్త్రీని స్మరిస్తారో... అని గ్రంథ్ లో కూడా ఉంది కదా. ఇప్పుడు కుక్క-పందిగా అయితే అవ్వలేరు. కానీ జన్మ అయితే లభిస్తుంది కదా. ఇక్కడ తండ్రి అంటారు - దేహీ-అభిమానులుగా అవ్వండి, నన్ను స్మృతి చేయండి. మీరు మీ తండ్రిని మరియు ఇంటిని మర్చిపోయారు. ఇప్పుడు నాటకము పూర్తవుతుంది, మళ్ళీ రిపీట్ అవ్వనున్నది. ఇస్లాములు, బౌద్ధులు, క్రిస్టియన్లు అందరూ తమ పాత్రను రిపీట్ చేస్తూ వచ్చారు. ఈ డ్రామా అనేక సార్లు రిపీట్ అవుతూ వచ్చింది. దీనికి ఆది, అంతము ఏమీ లేవు. డ్రామాకు ఆది, అంతము అయితే ఉన్నాయి కానీ ఇది ఆటోమేటిక్ గా మళ్ళీ-మళ్ళీ రిపీట్ అవుతూ ఉంటుంది. ఈ విషయాలను ఎవరైతే అర్థం చేసుకున్నారో, వారు - మీరు వచ్చి తండ్రిని తెలుసుకోండి అని ఇతరులకు అర్థం చేయించాల్సి ఉంటుంది. తండ్రిని తెలుసుకోకపోవడం వలన మనుష్యులు అనాథలుగా అయిపోయారు. ఇప్పుడు ఒకవేళ పోప్ - యుద్ధం చేయకండి అని చెప్పినా కానీ వారేమైనా వింటారా. క్రిస్టియన్లకు పెద్ద పోప్, అతను వారందరికీ గురువు, మరి గురువు సూచనపై ఎందుకు నడవరు? వారు ఎవరి మాట వినరు. స్వయంగా తండ్రే వచ్చి మతాన్ని ఇస్తున్నారు కావున అందరికీ అర్థం చేయించాలి. మెల్లమెల్లగా అన్ని ధర్మాలవారూ అర్థం చేసుకుంటారు. మొదట కేవలం సింధీలైన మీరు మాత్రమే ఉండేవారు, ఇప్పుడు అందరూ రావడం మొదలుపెట్టారు. క్రిస్టియన్లకు కూడా తండ్రి పరిచయాన్ని ఇవ్వాలి, తద్వారా వారు కూడా తండ్రి నుండి వారసత్వాన్ని తీసుకునేందుకు హక్కుదారులుగా అవ్వగలుగుతారు. ఇందులో అలసిపోకూడదు. ఈ ప్రదర్శనీ అయితే చాలా బాగా నడుస్తుంది. సేవాధారులైన పిల్లలపై సేవా బాధ్యత ఎంతగానో ఉంది. వారే హృదయముపైకి ఎక్కుతారు మరియు తర్వాత సింహాసనముపై కూర్చుంటారు. మహాదానులుగా అవ్వాలి మరియు తండ్రిని స్మృతి చేయాలి. వారు మరుసటి జన్మ కొరకు ఇన్స్యూర్ చేసుకుంటారు. ఈశ్వరార్థము లేక కృష్ణార్థము దానం చేస్తారు. వాస్తవానికి కృష్ణుడైతే షావుకారు, అతను దానాన్ని తీసుకున్నారు, తండ్రి నుండి వారసత్వాన్ని తీసుకున్నారు. స్వర్గానికి యువరాజుగా అయ్యారంటే

స్వర్గాన్ని స్థాపన చేసేవారి నుండి వారసత్వాన్ని తీసుకున్నారు కదా. కానీ ఎలా తీసుకున్నారు. ఇది ఎవరి బుద్ధిలోనూ కూర్చోదు. తండ్రే కృష్ణునికి కూడా వారసత్వాన్ని ఇచ్చారు. వారసత్వాన్నే దానము అని కూడా అంటారు. కన్యాదానము చేస్తారు కదా. ఇప్పుడు తండ్రి అంటారు, నేను మీకు అవినాశీ జ్ఞాన రత్నాలను దానం చేయడానికి వచ్చాను, దాని కొరకు ఏర్పాట్లు చేయాల్సి ఉంటుంది. ఖర్చు అయినా పర్వాలేదు. ఇక్కడ పిల్లలు సాక్షాత్కారాలు పొందారు. ఇబ్రహీం, బుద్ధుడు, క్రైస్ట్ మొదలైన పెద్ద-పెద్ద వారందరూ అంతిమంలో వస్తారు. తప్పకుండా వింటారు, అప్పుడే కదా పదవిని పొందుతారు. పిల్లలైతే సంతోషపడాలి. క్రిస్టియన్లకు భారత్ తో ఎంతో సంబంధం ఉంది. వారు రాజ్యాన్ని తీసుకున్నారు కూడా, మళ్ళీ రిటర్న్ కూడా చేస్తున్నారు. వారు భారత్ ను ఎంతగానో సంభాళించాల్సి ఉంటుంది. ఒకవేళ ఎవరైనా భారత్ పై దాడి చేస్తే మొత్తం ధనమంతా సమాప్తమైపోతుంది. వారు ఎంతో ధనాన్ని ఇచ్చి ఉన్నారు కదా. మొత్తం ధనమంతా అంతమైపోతుంది కదా, అందుకే వారు భారత్ ను రక్షించేందుకు అన్ని రకాలుగా ప్రయత్నిస్తారు. వీరికేమో సహాయం తప్పకుండా కావాలి, అలాగే వారికేమో రిటర్న్ కావాలి. కావున వారు సంభాళించాల్సే ఉంటుంది. భారత్ నిరుపేదగా ఉందని బాబాకు తెలుసు, కావున అక్కడి నుండి కూడా సహాయం చేయిస్తారు మరియు వారు స్వయం కూడా వచ్చి సహాయం చేస్తున్నారు. వర్తమానంలో వాళ్ళు సహాయం చేస్తారు మరియు భవిష్యత్తు కొరకు తండ్రి సహాయం చేస్తారు. చాలా మంచి మంటపాన్ని ఒకటి తయారుచేసి, అక్కడ క్రిస్టియన్లు అందరికీ ఆహ్వానము ఇవ్వాలి. ఎన్ని మంచి-మంచి చిత్రాలున్నాయి, వీటిలో జ్ఞానమంతా ఉంది. రోజురోజుకు బుద్ధి తాళము తెరుచుకుంటూ ఉంటుంది.

చిన్నని ఆత్మలో ఎంత భారీ పాత్ర నిండి ఉంది అనేది మీకు తెలుసు! సైన్స్ వారు కూడా ఈ విషయంలో ఎంతో ఆశ్చర్యపోతారు. ఎవరో మమ్మల్ని ప్రేరేపిస్తున్నారని సైన్స్ వారు కూడా భావిస్తారు. వినాశనమైతే తప్పకుండా జరిగేది ఉంది. ఇది డ్రామాలో నిశ్చితమై ఉంది. ఇక్కడ శంకరుని విషయమేమీ లేదు, అలా కేవలం నిమిత్తంగా పేరు పెట్టారు. ప్రకృతి వైపరీత్యాలు కూడా జరగనున్నాయి. ఈ విషయాలను వినడంతో వారు ఎంతో సంతోషిస్తారు, మీకు ఎంతో ధన్యవాదాలు చెప్తారు. ఎంతోమంది విదేశీయులు వస్తారు. ఇంట్లో కూర్చున్నప్పుడు వారు వస్తే తప్పకుండా దానం ఇవ్వాలి. మన దృష్టిలో ఈ సమయంలో అందరూ అనాథలుగా, నిరుపేదలుగా ఉన్నట్లే. మొత్తం ప్రపంచమంతా అనాథ బాలురు మరియు బాలికలే ఎందుకంటే మాత, పితల పరిచయమే లేదు. మీరు విశ్వానికి యజమానులుగా అవుతారు. కావున పిల్లలకు సేవ యొక్క నషా కూడా ఉండాలి. మీరు వచ్చి అర్థం చేసుకోండి, ఇప్పుడు సర్వాత్మలను తీసుకువెళ్ళేందుకు తండ్రి వచ్చారు అని టెలిగ్రామ్లు కూడా ఇస్తారు. తప్పకుండా ఇప్పుడు నాటకం పూర్తయ్యింది, ఇప్పుడు బాబా తీసుకువెళ్ళేందుకు వచ్చారు, తర్వాత మేము సుఖధామంలోకి వస్తాము అని ఆత్మ సంతోషిస్తుంది. అర్ధకల్పం పూజారులుగా అయి తండ్రిని స్మృతి చేసారు. ఇప్పుడు మళ్ళీ పూజ్యులుగా అవ్వాలి. కావున సంతోషముతో గంతులు వేయాలి. సంతోషము లేకపోతే ఏడుస్తూ ఉంటారు. ఎవరైతే ఏడుస్తారో వారు పోగొట్టుకుంటారు. అవును, సుఖాన్ని ఇచ్చే ఇటువంటి తండ్రి స్మృతిలో ప్రేమపూర్వకమైన అశ్రువులు వచ్చినట్లయితే అవి మాలలోని మణిపూసలు వంటివి. తండ్రి శ్రీమతము ద్వారా శ్రేష్ఠముగా అవుతారు. అడుగడుగునా శివబాబా మతముపై నడవాలి అని తండ్రి కూడా అంటారు. శ్రీమతమే శ్రేష్ఠమైనది. ఇది చాలా ఉన్నతమైన చదువు. తీర్థ యాత్రలకు మనుష్యులు వెళ్తారు, ఎన్నో కష్టాలు ఎదురొస్తాయి. ఇంతకుముందు కాలినడకన వెళ్ళేవారు, ఇప్పుడు గవర్నమెంటు సులభం చేసింది. తండ్రి అర్థం చేయిస్తారు, అడుగడుగునా శ్రీమతముపై నడవాలి. అప్రమత్తతతో ఎక్కినట్లయితే వైకుంఠ రసాన్ని పొందుతారు, పడిపోయినట్లయితే ముక్కలు-ముక్కలుగా అయిపోతారు. అడుగడుగునా సలహాను తీసుకోవాలి. శివబాబా కేరాఫ్ బ్రహ్మా లేక బ్రహ్మాకుమారీలు అని ఉత్తరం వ్రాయండి, అప్పుడు శివబాబా గుర్తుకొస్తారు. కానీ చాలామంది పిల్లలు వ్రాయడం మర్చిపోతారు. ఒకరోజు అందరి బుద్ధి తాళము తప్పకుండా తెరుచుకోనున్నది. పిల్లలకు సేవా అభిరుచి ఎంతగానో ఉండాలి. సేవ ఎంతగానో చేయాలి. ఇది కూడా డ్రామాలో నిశ్చితమై ఉంది. ఖర్చు దానంతటదే వస్తుంది. అనాయాసముగానే అంతా జరుగుతూ ఉంటుంది. తండ్రి అంటారు, మీకు మూడడుగుల భూమి దొరకడం కూడా కష్టమే. అయినా కానీ మీరు కల్పపూర్వము భారత్ ను స్వర్గముగా తప్పకుండా తయారుచేసారు.

అచ్ఛా, ఎంతగానో అర్థం చేయిస్తూ ఉంటారు కానీ ధారణ కూడా జరగాలి. చాలా భారీ పదార్థాన్ని తింటే అది మళ్ళీ అరగదు. ప్రదర్శనీకి రావడం ఎంతోమంది వస్తారు కానీ - వీరిని చదివించేవారు మరియు రాజయోగాన్ని నేర్పించేవారు ఆ తండ్రేనని ఒక్కరికి కూడా నిశ్చయము కూర్చోదు. మొట్టమొదట ఈ నిశ్చయాన్ని కూర్చోబెట్టాలి. మీరు ప్రజాపిత బ్రహ్మాకుమార-కుమారీలు అని మీరు అర్థం చేయించవచ్చు. రచయిత అయితే ఒక్క పరమపిత పరమాత్మయే. తండ్రి నుండే వారసత్వము లభించనున్నది. ఎప్పటివరకైతే తండ్రికి పిల్లలుగా అవ్వరో, అప్పటివరకూ వారసత్వము

లభించదు. భక్తులకు ఫలాన్ని ఇచ్చేవారు తండ్రి. ఇంతమంది బ్రహ్మాకుమార-కుమారీలు ఉన్నారు. ప్రజాపిత బ్రహ్మాను కూడా రచయిత అని అంటారు. ఇప్పుడు కొత్త ప్రపంచము యొక్క రచన జరుగుతుంది. భగవానువాచ - నేను మీకు రాజయోగాన్ని నేర్పిస్తాను. అచ్చా!

మధురాతి-మధురమైన లక్కీ సితారలకు, జ్ఞాన సూర్యుడు, జ్ఞాన చంద్రుని యొక్క ప్రియస్మృతులు మరియు గుడ్ మార్నింగ్. ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. తండ్రి హృదయ సింహాసనముపై కూర్చునేందుకు సేవా బాధ్యతను తీసుకోవాలి. మహాదానులుగా తప్పకుండా అవ్వాలి. జ్ఞాన దానము చేయడంలో కొంత ఖర్చు అయినా పర్వాలేదు.

2. ఇది చాలా ఎత్తులోకి ఎక్కడము, అందుకే చాలా అప్రమత్తతతో నడవాలి. అడుగడుగునా శ్రీమతాన్ని తీసుకుంటూ ఉండాలి.

వరదానము:- లగనము అనే అగ్నిలో అన్ని చింతలను సమాప్తం చేసే నిశ్చయబుద్ధి నిశ్చింత భవ

ఏ పిల్లలైతే నిశ్చయబుద్ధి కలిగి ఉంటారో, వారు అన్ని విషయాలలోనూ నిశ్చింతగా ఉంటారు. చింతలన్నీ తొలగిపోయాయి. తండ్రి చింతల రూపీ చితి నుండి పైకి తీసి హృదయ సింహాసనముపై కూర్చోబెట్టుకున్నారు. తండ్రితో లగనము ఏర్పడింది మరియు ఆ లగనము ఆధారంపై, ఆ లగనము రూపీ అగ్నిలో అన్ని చింతలు సమాప్తమైపోయాయి, అసలేవీ లేసే లేనట్లుగా సమాప్తమైపోయాయి. తనువు యొక్క చింతా లేదు, మనస్సులో ఎటువంటి వ్యర్థ చింతా లేదు మరియు ధనం యొక్క చింతా లేదు. ఏమవుతుంది... అని జ్ఞానం యొక్క శక్తితో అంతా తెలుసుకున్నారు, అందుకే అన్ని చింతల నుండి అతీతమైన నిశ్చింత జీవితము తయారైంది.

స్లోగన్:- ఎంత అచలంగా-స్థిరంగా తయారవ్వాలంటే ఏ విధమైన సమస్యా బుద్ధి రూపీ పాదాన్ని చలింపజేయకూడదు.